బీఆర్ఎస్‌తోనే ఇంటింటికీ సంక్షేమ ఫలాలు

- బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

తాంసి : భరంపూర్‌లో యాదవ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

తాంసి(తలమడుగు), నవంబర్ 26 : రాష్ట్రంలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ అన్నారు. ఆదివారం తలమడుగు మండలంలోని దేవాపూర్, భరంపూర్, రుయ్యాడి, సుంకిడి, తలమడుగు గ్రామాల్లో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డితో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. సుంకిడి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు పటాకులు కాలుస్తూ జాదవ్ అనిల్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. తెలంగాణను సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలో పేదలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని వెల్లడించారు. భరంపూర్ యాదవ ఆత్మీయ సమావేశంలో ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీగా గెలిచిన సోయం బాపురావ్ నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జడ్పీటీసీ తాటిపల్లి రాజు, ఎంపీపీ సురకుంటి మంజులాశ్రీధర్ రెడ్డి, బీసీ యాదవ సంఘం నాయకులు డాక్టర్ రవి కిరణ్ యాదవ్, కన్వీనర్ తోట వెంకటేశ్, అధికార ప్రతినిధి మొట్టె కిరణ్, అరుణ్, సర్పంచ్‌లు స్వప్న రత్న ప్రకాష్, మునేశ్వర్ భరత్, సదానందం, వెంకన్న, తూర్పు బాయి, యశ్వంత్, అలాలి జ్యోతి నర్సింగ్, సుదర్శన్ రెడ్డి, అండె అశోక్, బీఆర్ఎస్ నాయకులు కేదారేశ్వర్ రెడ్డి, లింగారెడ్డి, మేకల రవికాంత్, రమాకాంత్, అజయ్ జాదవ్, మగ్గిడి ప్రకాశ్, సంజీవ రెడ్డి, మహేందర్, అశోక్, సునీల్, దేవేందర్, స్వామి, చంద్రయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు చూసి ఓటేయండి

ఇచ్చోడ, నవంబర్ 26 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓటేయాలని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ అన్నారు. మండల కేంద్రంతో పాటు అడిగామ(కే) గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అడిగామ(కే)కు చెందిన 50 మంది గ్రామస్తులు జాదవ్ అనిల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ ప్రీతమ్‌రెడ్డి, ఎంపీటీసీలు గాడ్గె సుభాష్, పురుషోత్తం, మాజీ ఎంపీటీసీ రమేశ్, బీఆర్ఎస్ నాయకులు కృష్ణకుమార్, శ్రీనివాస్, పాండు పాల్గొన్నారు.

తాంసి(భీంపూర్), నవంబర్ 26: అందరి సంక్షేమం కోసం మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ అన్నారు. పిప్పల్‌కోటి మోడు నుంచి కరంజి(టీ) వరకు భారీ బైక్ ర్యాలీ తీశారు. అడుగడుగునా ఆయనకు జనం నీరాజనం పలికారు. భీంపూర్, కరంజి, అంతర్గాం, ధనోర గ్రామాల్లో ఆయనకు ఘన స్వాగతం పలికారు. కరంజి(టీ)లో ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మితే మళ్లీ అంధకారం తప్పనిసరి అన్నారు. అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేయాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జడ్పీటీసీలు సుధాకర్, రాజు, ఎంపీపీ కుడ్మెత రత్నప్రభ, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, నాయకులు నరేందర్ యాదవ్, కల్పప్ యాదవ్, కపిల్, కాకటి నరేందర్ రెడ్డి, సర్పంచ్‌లు స్వాతిక, లలిత, లింబాజీ, కృష్ణ, గంగయ్య పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

నేరడిగొండ, నవంబర్ 26 : మండలంలోని కుమారి, కుప్టి, తర్నం, బుగ్గారం(బీ), సావర్‌గాం, బుగ్గారం(కే), కుంటాల గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్, నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎంపీ నగేశ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గడ్డం భీంరెడ్డి, సర్పంచ్ రాజుయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ మండల రమేశ్, ఎంపీటీసీ సవిత, బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, నాయకులు సయ్యద్ జహీర్, శంకర్, రాజేశ్వర్, సర్పంచ్ విశాల్‌కుమార్ పాల్గొన్నారు.

నేరడిగొండ : బుగ్గారం(బీ)లో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

సొనాలలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బోథ్‌లో ఈవీఎం ద్వారా కారు గుర్తుపై అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ తుల శ్రీనివాస్

ప్రతిపక్షాలను నమ్మి ఆగం కావద్దు

- నియోజకవర్గంలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్న గులాబీ శ్రేణులు
- జాదవ్ అనిల్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థన

బజార్‌హత్నూర్: బోస్రాలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బజార్‌హత్నూర్, నవంబర్ 26 : ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీలు చెప్పే మాటలు నమ్మి ఆగం కావద్దని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని మరవొద్దని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అల్కె గణేశ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని చిన్నహత్నూర్, రాంనగర్, భోస్రా, రాంపూర్ గ్రామాల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గడపగడపకూ తిరిగి ప్రచారం చేశారు. నమూనా ఈవీఎంతో కారు గుర్తుపై అవగాహన కల్పించారు. బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మేకల వెంకన్న, నాయకులు నానం రమణ, ఉద్దోవ్, చంద్రశేఖర్, అజయ్, భగత్, వినోద్, చట్ల తరుణ్, మహేశ్, జానార్దన్, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సొనాల మండలంలో..

సొనాల, నవంబర్ 26 : మండల కేంద్రంతో పాటు గుర్రాలతండా, గుట్టపక్కతండా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సదానందం, ఉప సర్పంచ్ గంగామణి–శంకర్, కో–ఆప్షన్ సభ్యుడు మహముద్, ఎంపీటీసీ మహేందర్ సింగ్, బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి నరేందర్, మండల కమిటీ అధ్యక్షుడు సోమన్న, నాయకులు శ్రీధర్ రెడ్డి, సంతోష్, జీవన్, రాజన్న, శ్రీనివాస్, కిష్టయ్య, పవార్ ప్రకాశ్ సింగ్, నానక్ సింగ్, సరిచంద్ సింగ్, గులాబ్ సింగ్, శ్యామబాయి, సునీత, చిన్నయ్య, అభిలాష్, సుధీర్ రెడ్డి, హరీశ్, భీంరావ్ పాటిల్, మృణాల్ గౌడ్, శ్రీకాంత్, మహేశ్వర్, రాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యం

బోథ్, నవంబర్ 26 : బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమవుతుందని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం బోథ్‌లోని కొత్త కాలనీలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఓటర్లకు ఈవీఎంపై అవగాహన కల్పించి కారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు బీ శ్రీధర్‌రెడ్డి, నాయకులు అల్లకొండ ప్రశాంత్, సుభాష్, సత్యనారాయణ, రాకేశ్, రవి, ఇమ్రాన్, ముబిన్, సలీం, పాల్గొన్నారు.

గ్రామాల్లో విస్తృత ప్రచారం...

మండలంలోని నిగిని, కంటెగాం గ్రామాల్లో మాజీ ఎంపీపీ బీ ముత్యంరెడ్డి నాయకులతో కలిసి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటేసి జాదవ్ అనిల్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గంగారెడ్డి, సత్యనారాయణ, సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండలో..

ఇచ్చోడ, నవంబర్ 26 : సిరికొండలో బీఆర్ఎస్ నాయకుడు వన్నెల అశోక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెంటన్న, గొల్ల రాజన్న, ప్రకాశ్ పాల్గొన్నారు.

ఇచ్చోడ : సిరికొండలో బజ్జీలు చేస్తూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు వన్నెల అశోక్

బోథ్: కంటెగాంలో ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీపీ ముత్యంరెడ్డి

పోలీసుల కవాతు

బోథ్, నవంబర్ 26: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కౌఠ(బీ) గ్రామంలో ఆదివారం బోథ్ సీఐ భీమేశ్, ఎస్ఐ రాము ఆధ్వర్యంలో పోలీసులతో పాటు బీఎస్ఎఫ్ పోలీసులు పలు వీధుల గుండా కవాతు నిర్వహించారు. ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు సహకరించాలని కోరారు.

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ప్రజా ఆశీర్వాద సభకు తరలిన నాయకులు

ఇచ్చోడ : సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 26 : ఖానాపూర్ నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మండల బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. వెళ్లిన వారిలో బీఆర్ఎస్ నాయకులు విజయ్, బాలాజీ, ప్రసాద్, విఠల్ పటేల్, అశోక్, లక్ష్మణ్, గ్రామస్తులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.